# సాక్షి ప్రకాశం

సోమవారం । 17 । ఏప్రిల్ । 2023






## ఉద్యోగాల పేరుతో మోసపోవద్దు

ఉద్యోగాల పేరుతో డబ్బులు కట్టి మోసపోవద్దని ఎస్పీ మలికాగర్గ్ సూచించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. - 8లో..



## రాష్ట్రంలో జనరంజక పాలన

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో సీఎం జనరంజక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. - 8లో..

గరిష్టం/కనిష్టం
39 /26

## వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. వాతావరణం పొడిగా ఉంటుంది. ఉక్కపోత అధికం.






- గ్రానైట్ పరిశ్రమపై విదేశాల్లో ఆర్థిక మాంద్యం, కరోనా ప్రభావం
- గతంలో ఏడాదికి 6.50 లక్షల క్యూబిక్ మీటర్ల ముడిరాయి ఎగుమతి
- ఆరు నెలల నుంచి 4 లక్షల క్యూబిక్ మీటర్లకు తగ్గుదల
- 90 శాతానికిపైగా నిలిచిన గ్రానైట్ పాలిష్, అన్‌పాలిష్ స్లాబ్‌ల ఎగుమతులు
- జిల్లాలో 1200 గ్రానైట్ ఫ్యాక్టరీలపై తీవ్ర ప్రభావం
- ప్రభుత్వానికి రూ.250 కోట్ల ఆదాయం తగ్గుదల
- కార్మికుల ఉపాధి గల్లంతు

గ్రానైట్ రాళ్లను కట్ చేస్తున్న కటింగ్ మిషన్

# గ్రానైట్‌కు మాంద్యం దెబ్బ

ప్రపంచాన్ని వణికిస్తున్న ఆర్థిక మాంద్యం, చైనాను వీడని కరోనా ప్రభావం గ్రానైట్ పరిశ్రమను అతలాకుతలం చేస్తోంది. ముడిరాయి ఎగుమతులు సగానికిపైగా తగ్గిపోగా.. పాలిష్, అన్‌పాలిష్ గ్రానైట్ స్లాబ్‌ల ఎగుమతులు 90 శాతానికిపైగా పడిపోయాయి. ఫలితంగా రాయల్టీ ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కూడా తగ్గింది. ఫ్యాక్టరీలు నడపలేక యజమానులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

**చీమకుర్తి:** విదేశాలలో ఆర్థిక మాంద్యం, చైనాలో కరోనా ప్రభావం వెరసి జిల్లాలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన గెలాక్సీ గ్రానైట్‌పై పడింది. దాదాపు 6 నెలల నుంచి గ్రానైట్ క్వారీల నుంచి రా మెటీరియల్ ఎగుమతులు నిలిచిపోయాయి. గ్రానైట్‌పై ఆధారపడిన 1200 గ్రానైట్ ఫ్యాక్టరీల పరిస్థితి దయనీయంగా మారింది. ఎగుమతులు మందకొడిగా ఉండటంతో రాయల్టీ ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కూడా రూ.250 కోట్లు తగ్గిపోయింది. మైన్స్ అధికారులు, ఫ్యాక్టరీల యజమానులు తెలిపిన వివరాల ప్రకారం.. చీమకుర్తి మండలం ఆర్.ఎల్.పురం పంచాయతీ కేంద్రంగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన బ్లాక్ గెలాక్సీ గ్రానైట్‌లో 70 శాతం చైనాకు ఎగుమతి అవుతుంది. అక్కడ ఏడాదిన్నరగా కరోనా ప్రభావం వలన చైనాకు ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. కరోనా సమయంలో చైనా యజమానులు రాకుండా నేరుగా స్థానిక బయ్యర్లపై నమ్మకం ఉంచి గ్రానైట్‌రాళ్లను కొనుగోలు చేశారు. వాటిలో నాణ్యత లేని గ్రానైట్ రాళ్లను ఎగుమతి చేయటం వలన వాటిని ప్రాసెస్ చేసుకోవడంలో చైనాలో ఎదురవుతున్న ఇబ్బందులు గ్రానైట్ ఎగుమతుల ఆటంకానికి ఒక ప్రధాన కారణంగా తెలుస్తోంది. కరోనా సమయంలో కొనుగోలు చేసిన గ్రానైట్ రా మెటీరియల్ నిల్వలు ఇంకా ఉండటంతో చీమకుర్తి నుంచి ఎగుమతులు నిలిచిపోవడానికి మరో కారణంగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే చైనా తర్వాత గ్రానైట్ ఎగుమతి అయ్యే ప్రధాన దేశాలైన తైవాన్, ఇటలీ, వియత్నాం, గ్రానైట్ పాలిష్, అన్‌పాలిష్ స్లాబులు ఎగుమతి అయ్యే ఇంగ్లండ్‌లలో ఆర్థిక మాంద్యం ప్రభావంతో ఎగుమతులు లేకపోగా, స్థానికంగా ఉన్న కేరళ, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాలకు గ్రానైట్ ఫ్యాక్టరీల నుంచి వచ్చే స్లాబుల ఎగుమతి కూడా దాదాపు నిలిచిపోయింది.



గ్రానైట్ ఫ్యాక్టరీలో పాలిష్ చేసిన స్లాబులు

**1200 గ్రానైట్ ఫ్యాక్టరీలు, 75 గ్రానైట్ క్వారీలపై ప్రభావం:**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రధానంగా బూదవాడ, మర్రిచెట్లపాలెం, మద్దిపాడు, గ్రోత్ సెంటర్, మార్టూరు వంటి ప్రాంతాల్లో సుమారు 1200 గ్రానైట్ పాలిష్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. వాటిలో ప్రస్తుతం బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ ఏడాదికి 2 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. బ్లాక్ గ్రానైట్ 10 వేల క్యూబిక్ మీటర్లు, స్టీల్ గ్రే 40 వేల క్యూబిక్ మీటర్లు ఎగుమతులు నిలిచిపోయాయి. 75 గ్రానైట్ క్వారీలు, 1200 గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల ద్వారా ఏడాదిలో 6.50 లక్షల క్యూబిక్ మీటర్ల రాళ్లు ఎగుమతి అవుతుండేది. ప్రస్తుతం 4 లక్షల క్యూబిక్ మీటర్లు కూడా ఎగుమతి కాలేని స్థితిలో ఉంది. వాటిలో ఫ్యాక్టరీల నుంచి దాదాపు 90 శాతానికి పైగా పాలిష్, అన్‌పాలిష్ చేసిన స్లాబులు ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. వాటి వలన ప్రభుత్వానికి రాయల్టీ ద్వారా రూ.250 కోట్ల ఆదాయం పడిపోయిందని అధికారులు తెలిపారు. ఫ్యాక్టరీలు 6 నెలలకు పైగా నిలిచిపోవడంతో కరెంటు బిల్లులు, బ్యాంక్‌లలో చెల్లించాల్సిన ఈఎంఐలను కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నామని వాటి యజమానులు వాపోతున్నారు. ఇక ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించలేక సగానికి పైగా ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు తమ స్వస్థలాలకు పోతుండటంతో ఫ్యాక్టరీలను మూతేసుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్‌లలో రుణాలు తీసుకొని నిర్మించిన ఫ్యాక్టరీలు కావడంతో ఈఎంఐలు చెల్లించాలని బ్యాంకర్లు ఒత్తిడి చేస్తుండటంతో ఫ్యాక్టరీలను నడపలేక, మూతేసి ఈఎంఐలను చెల్లించలేక ఫ్యాక్టరీల యజమానులకు ఎటూ పాలుపోని పరిస్థితి ఏర్పడింది.

### ప్రభుత్వానికి రూ.250 కోట్ల ఆదాయం తగ్గిపోయింది



గ్రానైట్ ఎగుమతులు పడిపోవడంతో రాయల్టీ ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రూ.250 కోట్లు పడిపోయింది. చైనాకు ఎగుమతులు తగ్గిపోవడం, విదేశాలలో ఆర్థిక పరిస్థితుల కారణంగా గ్రానైట్ క్వారీలు, గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల నుంచి ఎగుమతులు దాదాపు 6 నెలల నుంచి పడిపోయాయి. చైనాలో గ్రానైట్ నిల్వలు తగ్గిపోతే ఎగుమతులు పెరిగే అవకాశాలున్నాయి.

– బీ.జగన్నాథరావు, మైన్స్ డీడీ, ఒంగోలు

### 2 లక్షల క్యూబిక్ మీటర్ల ఎగుమతులు పడిపోయాయి



గత ఏడాది నుంచి ప్రకాశం జిల్లాలో 2 లక్షల క్యూబిక్ మీటర్లు బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ ఎగుమతులు నిలిచిపోయాయి. దానితో పాటు బ్లాక్ గ్రానైట్ 10 వేల క్యూబిక్ మీటర్లు, స్టీల్‌గ్రే 40 వేల క్యూబిక్ మీటర్లు తగ్గిపోయింది. దాని ప్రభావంతో గ్రానైట్ క్వారీలు, ఫ్యాక్టరీలలో ఎగుమతులు మందకొడిగా జరుగుతున్నాయి. దాని ప్రభావం ప్రభుత్వ ఆదాయంపై కూడా పడింది.

– ఓబుల్‌రెడ్డి, మైన్స్ ఏడీ, ఒంగోలు

### ఈఎంఐ, కరెంటు బిల్లులు చెల్లించటం కూడా కష్టంగా ఉంది



గ్రానైట్ ఫ్యాక్టరీల నుంచి ఎగుమతులు దాదాపు 6 నెలల నుంచి 90 శాతానికి పైగా పడిపోయాయి. దాని వలన ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు జీతాలు చెల్లించటం, ఈఎంఐ చెల్లించటం, కరెంటు బిల్లులు కట్టడం కూడా చాలా కష్టంగా ఉంది. కార్మికులకు పనితగ్గిపోతుండటంతో వారు వారి స్వస్థలాలకు పోతుండటంతో ఫ్యాక్టరీలను ఇప్పట్లో నడపటం కష్టంగానే ఉంది.

– చల్లా రవి, గ్రానైట్ ఫ్యాక్టరీ యజమాని, చీమకుర్తి.

## న్యూస్‌రీల్

### సంఘం అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి

- నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న సభాధ్యక్షుడు వెంకటేశ్వర్లు

**ఒంగోలు అర్బన్:** నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అభివృద్ధి, నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కోమటిగుంట వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక భాగ్యనగర్‌లోని సంఘం కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షుడు అధ్యక్షతన జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. దీనిలో వక్తలు మాట్లాడుతూ సఘం స్థలం, తాలూకాల సంఘ భవనాల నిర్మాణం, నాల్గవ తరగతి ఉద్యోగుల ఇంటి నివేశన స్థలాలు తదితర అంశాలపై సంఘం నాయకులు, సభ్యులంతా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. వీటితో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం చర్యలు తీసుకుంటుందన్నారు. దీనిలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ మల్లేశ్వరరావు, తోట చెన్నప్ప, ఎస్ సుబ్రహ్మణ్యం, మద్దిలేటి, పీ శ్రీనివాసులు 14 తాలూకాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### నేడు వంగపాడులో ఎడ్ల బండపందెం

**బేస్తవారిపేట:** మండలంలోని వంగపాడులో కళ్యాణ రామస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం రాష్ట్ర స్థాయిలో రెండు పండ్ల సైజు బండ పందెం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన ఎడ్ల యజమానులకు మొదటి, రెండోవ, మూడోవ, నాల్గోవ, ఐదోవ, ఆరోవ బహుమతులుగా వరుసగా రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలను అందజేస్తారన్నారు. పూర్తి వివరాలకు 99519 79202, 98499 27531 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

### సన్నపురెడ్డికి తెలుగు రత్న అవార్డు

**తాళ్లూరు:** మండలంలోని బొద్దికూరపాడుకు చెందిన రిటైర్డు సోషల్ మాస్టర్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సన్నపురెడ్డి అంజిరెడ్డి తెలుగు రత్న ఉత్తమ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడలో ఆదివారం జయహో భారతీయం, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా వారు నిర్వహించిన ఉగాది పుస్కారాల్లో భాగంగా విద్యా రంగంలో సేవ చేసినందుకు ఆయన అవార్డును ఎంపికయ్యారు.

### వల్లూరమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**టంగుటూరు:** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అమ్మవారిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి, అభిషేకాలు, కుంకుమ పూజ, గోత్రనామార్చన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. వల్లూరమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసులు, ఆలయ ఈఓ రమేష్, అర్చకులు నాగేశ్వరరావు, ఉమా శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ పాలనకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



విలేకరులతో మాట్లాడుతున్న ఆదిమూలపు సురేష్, పక్కన బాలినేని శ్రీనివాసరెడ్డి, జంకె వెంకటరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ, వరికూటి అశోక్‌బాబు

- నాలుగేళ్ల పాలనపై నేరుగా ప్రజల నుంచే ఫీడ్‌బ్యాక్
- దేశ చరిత్రలోనే ఇటువంటి సర్వే చేపట్టిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ
- మంచి చేశాం గనుకే 68 లక్షలకుపైగా జనం తమ అభిప్రాయం వ్యక్తం చేశారు
- ప్రజలతో మమేకం అవుతున్న 7 లక్షల మందికిపైగా జేసీఎస్ కన్వీనర్లు, గృహ రథసారథులు
- మీడియా సమావేశంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**ఒంగోలు:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అందువల్లే నాలుగేళ్ల ప్రభుత్వ పాలనపై పీపుల్స్ సర్వే పేరుతో చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి నేతృత్వంలో మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా మెగా పీపుల్స్ సర్వేకు సంబంధించిన వీడియోలను భారీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. అనంతరం మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ నాలుగేళ్ల తమ పాలనపై ప్రజల నుంచి మెగా పీపుల్స్ సర్వే పేరుతో నేరుగా ఫీడ్‌బ్యాక్ తీసుకున్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీనే అన్నారు. ఇటువంటి సాహసం దేశంలోని ఏ ఇతర పార్టీ చేపట్టలేదన్నారు. రాష్ట్రంలో తమ పార్టీకి చెందిన జగనన్న సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు 7 లక్షల మంది నిత్యం ప్రజలతో మమేకం అవుతున్నారన్నారు. సర్వేలో మొత్తం అయిదు ప్రశ్నలపై ప్రజల నుంచి సమాధానాలను రాబట్టారని చెప్పారు. గత ప్రభుత్వం కంటే ప్రస్తుత పాలనలో అభివృద్ధి జరిగిందా? లేదా?, గత ప్రభుత్వం కంటే మీమీ సామాజిక వర్గాల అభివృద్ధి జరిగిందా ?లేదా ?, ప్రభుత్వం 20కు పైగా పథకాలతో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదు జమచేస్తున్న విధానం, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇతర సంక్షేమ పథకాలు, రాబోయే రోజుల్లో ఈ సంక్షేమ పథకాలు కొనసాగించాలనుకుంటున్నారా ? లేదా? సంక్షేమ పథకాలు కొనసాగింపునకు మీ మద్దతును మిస్డ్‌కాల్ ద్వారా తెలియజేయాలని కోరారని తెలిపారు. మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ రాష్ట్రానికి మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ఉండాలని, ఇది చారిత్రాత్మక అవసరం అని ప్రజలు పేర్కొంటున్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న ముందస్తు చర్యల కారణంగానే రాష్ట్ర స్థూల ఆదాయం 11 శాతం కంటే ఎక్కువగా వచ్చిందని గమనించాలన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో సంక్షేమ వరద కొనసాగుతుంటే గత బడ్జెట్లో అవే నిధులు ఎక్కడకు వెళ్లాయనే విషయంపై చంద్రబాబు అండ్ కోను ప్రజలు నిలదీయాలన్నారు. అవినీతి రహిత పాలన, జవాబుదారీతనం, పారదర్శకంగా వ్యవహరించడమే తమ ప్రభుత్వ పనితీరుకు ప్రజలు బ్రహ్మరథం పట్టడానికి కారణమన్నారు. ఈనెల 20న ఈ సర్వే ముగుస్తుందని, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల వారీగా కూడా ప్రజా స్పందనను తెలుసుకున్నారన్నారు. ఇంటి గోడలపై జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లు అంటిస్తుంటే ఓర్చుకోలేని టీడీపీ నాయకులు వాటిని చించేస్తామంటున్నారని, కానీ జనం మదిలో నిలిచిపోయిన జగనన్న రూపాన్ని చెరిపివేయడం మీకు సాధ్యం కాదన్నారు. మీకు దమ్ముంటే మీరుచేసిన సంక్షేమ పథకాలను వివరించి ఇళ్లపై స్టిక్కర్లు వేసుకోవాలన్నారు. ఎల్లోమీడియా, చంద్రబాబుతోపాటు తోడేళ్ల గుంపు ఎంతమంది కలిసి వచ్చినా ప్రజల దీవెన ఉన్నంత కాలం రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. టీడీపీ కంచుకోటలను సైతం బద్దలయ్యేలా 2024 ఎన్నికల్లో తీర్పునిచ్చేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు.

జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మెగా పీపుల్స్ సర్వేపట్ల ప్రజల నుంచి వస్తున్న స్పందన అద్వితీయం అన్నారు. గోడల మీద స్టిక్కర్లు వేస్తుంటే ఓర్చుకోలేక చంద్రబాబు బృందం తల్లడిల్లుతుంటే లబ్ధిపొందిన ప్రజలు మాత్రం నేరుగా దేవుని గదిలో జగన్ ఫొటోను అతికించమని కోరుతున్నారన్నారు. చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు, చీప్ ట్రిక్స్ ప్రయోగించినా, రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా 175/175 వైఎస్సార్ సీపీనే విజయఢంకా మోగించనుందన్నారు. జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం అంటూ ఇప్పటికే 68 లక్షలకుపైగా కుటుంబాలు వైఎస్సార్‌సీపీ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. తమ భవిష్యత్తు పట్ల ప్రజలు నిశ్చితాభిప్రాయంతో ఉన్నారని, అందువల్లే 50 లక్షలకుపైగా మిస్డ్‌కాల్స్ ద్వారా జగన్‌మోహన్‌రెడ్డి పాలనే కావాలని కోరుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలోని 8 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ స్థానాన్ని పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గెలిపించుకుని సీఎం వైఎస్ జగన్‌కు అంకితమిద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో నగర మేయర్ గంగాడ సుజాత, కొండపి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, ఒంగోలు నియోజకవర్గ పరిశీలకుడు ఆది శేషగిరిరావు, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, కటారి శంకర్, గంటా రామానాయుడు, సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ కార్యాలు చేస్తూ ఉండండి



శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామితో బాలినేని శ్రీనివాసరెడ్డి, శచీదేవి దంపతులు

- ఎమ్మెల్యే బాలినేనితో కంచి పీఠాధిపతి
- మర్యాద పూర్వకంగా కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

**ఒంగోలు:** ''తరచూ ధర్మ కార్యాలు చేస్తూ ఉండండి, అప్పుడు మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజలకు మంచి జరుగుతుంది'' అని కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి సూచించారు. 4 రోజులుగా ఒంగోలులో ఉన్న కంచి పీఠాధిపతిని బాలినేని దంపతులు ఆదివారం కలిశారు. ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేని రాజశ్యామల యాగం చేయించిన విషయం విదితమే. యాగం పూర్ణాహుతి కంచి స్వామి వారి చేతుల మీదుగా బాలినేని దంపతులు చేయించారు. ధన్యవాదాలు తెలియచేయడానికి ఆదివారం స్వామి వారిని కలిశారు. ఈ సందర్భంగా స్వామి పలు సూచనలు చేశారు. ఇటువంటి యాగాలు చేయించాలన్నా భగవంతుని ఆదేశాలు కర్తలకు ఉండాలన్నారు. అర్హత ఉంటేనే రాజశ్యామలమ్మ ఆదేశాలు ఇస్తుందని చెప్పారు. మీ ద్వారా అమ్మ యాగం చేయించిందంటే అది మీరు ఎంతో అదృష్టంగా తీసుకోవాలని సూచించారు. ఇదేవిధంగా సమీప భవిష్యత్లో ఎన్నో మంచి యాగాది క్రతువులు, దాన ధర్మాలు, ఆకలి తీర్చడం వంటి కార్యక్రమాలు చేపట్టండని స్వామి అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం స్వామి బాలినేని దంపతులకు మహాత్రిపుర సుందరీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని దంపతులు మాట్లాడుతూ తమ ఆదేశాలు శిరసా వహిస్తామని నమస్కరించారు. కొన్ని నెలల క్రితం ఒంగోలులో కలియుగ దైవం శ్రీనివాసుని కళ్యాణం, ఇటీవల సీతారాముల కళ్యాణం నిర్వహించామని స్వామివారికి తెలియజేశారు. బాలినేని దంపతుల ధర్మ కార్యాలు విన్న స్వామి వారు మరో సారి అభినందించారు.

**రామతీర్థంలో కంచి పీఠాధిపతి**

**చీమకుర్తి:** కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఆదివారం రామతీర్థం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ వేదపండితులు స్వామివారికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మర్యాదపూర్వకంగా విజయేంద్ర సరస్వతి స్వామిని కలిసి ఆశీర్వాదం పొందారు. స్థానిక భక్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామివారికి ఆలయ విశిష్టతను తెలియజేశారు.



శంకర విజయేంద్ర సరస్వతి స్వామికి నమస్కరిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

# సాయి భక్తుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

- ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

**కొత్తపట్నం:** షిర్డీ సాయిబాబా భక్తుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా సాయి మందిరాల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక సమావేశం కొత్తపట్నంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి కొత్తపట్నం షిర్డీ సాయిబాబా మందిర చైర్మన్ కూరపాటి ప్రకాశరావు అధ్యక్షత వహించారు. ముందుగా సాయిబాబా ఆలయంలో బాలినేని పూజలు చేశారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ తానుకూడా సాయిబాబా భక్తుడనేనని అన్నారు. సాయి ఆలయాలకు విద్యుత్ యూనిట్‌కు ఎక్కువ బిల్లు వేస్తున్నారని తెలిసిందని, సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో గుళ్లకు సొంత నిధులతో విద్యుత్ బిల్లులు చెల్లిస్తానని బాలినేని హామీ ఇచ్చారు. కొత్తపట్నం సాయిబాబా మందిరానికి గ్రానైట్ ఇప్పించమని అడిగారని నాలుగు రోజుల్లో గ్రానైట్‌ను ఇప్పించడమే కాక దానికి అయ్యే కూలి ఖర్చు కూడా భరిస్తానని హామీ ఇచ్చారు. సాయిబాబా భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ప్రకాశం షిర్డీ సాయిబాబా మందిరాల అధ్యక్షుడు అళహరి చెంచలరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 140 సాయిబాబా మందిరాలు ఉన్నాయని ఒక్కో మందిరానికి ముగ్గురు చొప్పున వచ్చారన్నారు. గురువు లేనిదే అంతా శూన్యమని బాబా చెప్పిన విషయాలను వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సైకం లక్ష్మి శారద, సొసైటీ అధ్యక్షుడు నాటారు తిరుపతిరెడ్డి, చెరుకూరి వీరరాఘవరావు, వీఆర్‌సీ రెడ్డి, కట్టా శేఖర్, గాలి మసలారెడ్డి, కోటిరెడ్డి, తంబి కాంతారావు, తంబి వెంకటేశ్వర్లు, బేల్దారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 140 షిర్డీ సాయిబాబా మందిరాల్లో ఉన్న భక్తులతో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా అళహరి చెంచలరావు, సెక్రటరీగా హరిహరరావు, కోశాధికారిగా దేవకి సుబ్రహ్మణ్యం, కొంత మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## క్లుప్తంగా

### బాలుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

లింగసముద్రం: మండలంలోని అన్నెబోయిన పల్లె ఎస్సీ కాలనీలో బాలికపై అత్యాచార యత్నం కేసులో బాలుడిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. కందుకూరు డీఎస్పీ కండే శ్రీనివాసుల ఆదేశాల మేరకు బాలుడిని ఒంగోలు జిల్లా కోర్టులో జువైనల్ జస్టిస్ బోర్డు మందు హాజరుపరచగా తిరుపతిలో అబ్జర్వేషన్ హోంకు తరలించాలని జడ్జి ఆదేశించడంతో అక్కడకు తరలించినట్లు ఎస్సై చెప్పారు.

### 20న చంద్రబాబు మార్కాపురం రాక

మార్కాపురం టౌన్: ఈ నెల 20న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం రానున్నట్లు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం ఆదివారం తెలిపారు. బహిరంగ సభ, బస ఏర్పాట్ల కోసం ఎస్‌వీకేపీ కళాశాల, సాయి బాలాజీ మోడల్ స్కూల్ ఆవరణను ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, డీబీవీ స్వామి, జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, విజయ్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య, వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు పరిశీలించినట్లు చెప్పారు.

### లారీ ఢీకొని యువకుడు మృతి


మృతి చెందిన నాయబ్‌రసూల్

గిద్దలూరు రూరల్: లారీ ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. కొమరోలు మండలానికి చెందిన నాయబ్‌రసూల్(34) రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న సమయంలో వెనుకాల నుంచి సిమెంట్ లోడు లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.

### చెట్టును ఢీకొట్టిన కారు


చెట్టును ఢీకొట్టి నుజ్జునుజ్జయిన కారు

కొనకనమిట్ల: వేగంగా వస్తున్న కారు ముందు టైరు పంక్చర్ కావడంతో అదుపు తప్పిన రహదారి పక్కనే ఉన్న వేప చెట్టును ఢీకొట్టింది. ఈ సంఘటన ఒంగోలు–గిద్దలూరు రహదారి కొనకనమిట్ల మండలం పాతపాడు బస్టాండ్ సమీపంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. వివరాలు.. నంద్యాలకు చెందిన ఓ కుటుంబం వ్యక్తిగత పనిపై కారులో ఒంగోలు వస్తోంది. కారు పాతపాడు సమీపంలోకి రాగానే ముందు టైరు పంక్చరై అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న మైలురాయిని, ఆ తర్వాత పక్కనే ఉన్న వేప చెట్టును ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జు కాగా బెలూన్లు ఓపెన్ కావడం అందులో ఉన్న ముగ్గురు వ్యక్తులు సురక్షితంగా బయటపడ్డారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై దీపిక పరిశీలించారు. కారును పక్కకు తీయించి, ముగ్గురు వ్యక్తులను వారి బంధువులతో ఒంగోలు పంపించారు.

# నిరుద్యోగులూ.. తస్మాత్ జాగ్రత్త..

- ఉద్యోగాల పేరుతో మోసపోవద్దు
- ఎస్పీ మలికా గర్గ్ సూచన


ఎస్పీ మలికా గర్గ్

ఒంగోలు టౌన్: ఉద్యోగాల పేరుతో డబ్బులు కట్టి మోసపోవద్దని, పార్ట్‌టైం, ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపట్ల నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ మలికా గర్గ్ సూచించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖాళీ సమయంలో పనిచేసి అదనపు ఆదాయాన్ని అర్జించమంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రకటనలు చూసి తొందరపడి డబ్బుల పోగొట్టుకోవద్దని చెప్పారు. ఏ కంపెనీ అయినా జీతాలు ఇచ్చి ఉద్యోగులను నియమించుకుంటాయని, డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇస్తామని చెప్పవన్నారు. బ్యాంకు ఖాతా, పాన్ కార్డు, ఆధార్ నంబర్ లాంటివి అడుగుతున్నారంటే ఏదో మోసం జరుగుతుందని అనుమానించాలన్నారు. ముక్కుమొహం తెలియని వ్యక్తులకు డబ్బులు ఇచ్చి ముందు లాజికల్‌గా ఆలోచించుకోవాలని సూచించారు. కొందరు నిరుద్యోగులు జాబ్ పోర్టల్స్‌లో రెజ్యూమ్‌లు అప్లోడ్ చేస్తుంటారని, ఇదే అదనుగా కొందరు సైబర్ నేరగాళ్లు రెజ్యూమ్ అ నుంచి వివరాలు సేకరించి మభ్యపెట్టే మాటలతో డబ్బులు వసూలు చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారని తెలిపారు.

నిజానికి కంపెనీలు తమ అధికారిక వెబ్‌సైట్లతో ఉద్యోగ ఖాళీల వివరాలను పొందుపరుస్తాయన్నారు. ఎలాంటి ప్రకటననైనా గుడ్డిగా నమ్మేయకుండా వెబ్‌సైట్ సరైందో కాదో పరిశీలించుకోవాలని, ప్రకటనలో పేర్కొన్న ఫోన్ నంబర్లకు ఫోన్ చేయడం కంటే స్వయంగా కార్యాలయం వద్దకు వెళ్లి సంప్రదించడం మేలని సూచించారు. నిరుద్యోగులు సరైన మార్గాల్లో ప్రయత్నాలు చేస్తే ఉద్యోగాలు వస్తాయని, మోసాలకు ఆస్కారం ఉండదని చెప్పారు. ఎవరైనా ఈ తరహా మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930కు ఫోన్ చేయాలని తెలిపారు. నేషనల్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# బీసీల సంక్షేమానికి కృషి


ఎమ్మెల్యేను సత్కరిస్తున్న పీఎల్‌పీ యాదవ్, బీసీ సంఘాల నాయకులు

- మే నెలలో బీసీ భవన్‌కు శంకుస్థాపన
- సన్మాన సభలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బీసీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తూ గౌరవిస్తోందన్నారు. ఇటీవల మార్కాపురం వచ్చిన సీఎం వైఎస్ జగన్.. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు బీసీ భవన్ ఏర్పాటుకు అంగీకరించిన సందర్భంగా బీసీ సంఘాలు, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, అఖిల భారత యాదవ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పీఎల్‌పీ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సాయి ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే కేపీని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మే నెలలో బీసీ భవన్‌కు శంకుస్థాపన చేస్తామని, మున్సిపల్ కార్యాలయంలో బీపీ మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నామినేటెడ్, ఇతరత్రా పదవుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించడంతోపాటు ఇటీవల భర్తీ చేసిన ఎమ్మెల్సీ స్థానాల్లో 11 బీసీలకు కేటాయించడం.. బీసీల సంక్షేమంపై సీఎం వైఎస్ జగన్ నిబద్ధతకు నిదర్శనమన్నారు. బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతికి కూడా సీఎం కృషి చేస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి షంషేర్ అలీ బేగ్, ఎంపీపీ అరుణ చెంచిరెడ్డి, బీసీ సంఘం నాయకులు రంగస్వామి గౌడ్, బాలయ్య, కేతగుడిపి సర్పంచ్ పెద్ద మస్తాన్, పీపీ వెంకటేశ్వర్లు, కరీంబాషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జనరంజక పాలన

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారునికి అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

పామూరు: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని పడమటి కట్టకింద పల్లె సచివాలయ పరిధిలోని వీరభద్రాపురం, బీసీ కాలనీల్లో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా ప్రభుత్వం నుంచి వివిధ పథకాల రూపంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాల లబ్ధిని గడప గడపకూ వెళ్లి లబ్ధిదారులకు వివరించి వారికి పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. స్థానిక సమస్యలపై ప్రజలను అడిగిన ఎమ్మెల్యేకు వీరభద్రాపురం గ్రామానికి చెందిన బాలయ్య, ఎర్రయ్యలు మాట్లాడుతూ గ్రామంలో నుంచి కాలనీలోకి రోడ్డు సరిగా లేదని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు దృష్టికి తేగా సచివాలయ నిధులతో రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. వీధిలైట్లు తరుచూ మరమ్మకులకు గురవుతున్నాయని కాలనీకి చెందిన ఓబులమ్మ, ఎస్తేరమ్మ చెప్పగా తక్షణం వీధిలైట్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యుత్ శాఖాధికారులకు సూచించారు. సులోచన, నాగమణిలు తమకు నివేశనా స్థలం ఇప్పించాలని కోరగా వలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే అర్హత ఉంటే త్వరితగతిన మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వ విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిందని విద్యారంగానికి బడ్జెట్‌లో 10 శాతానికి పైగా నిధులు కేటాయించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ ఏడాది నుంచి కార్పొరేట్ పాఠశాలల్లో పేదలకు 25 శాతం సీట్లను కేటాయించనున్నారన్నారు.

**ఆర్థికంగా బలోపేతం కావాలి**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే నవరత్నాల పథకాల పేరుతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, చేయూత, ఆసరా మొదలైనవి మహిళలకే దక్కేలా చేస్తున్నారన్నారు. త్వరలో వసతిదీవెన, అమ్మఒడి నగదు వారి ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందన్నారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి వీరభద్రాపురం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బుర్రా, నాయకులకు గ్రామస్తులు పూలు, హారతులతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, డాక్టర్ కోటపాటి కార్తీక్, సచివాలయాల మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కూండ్ల సురేంద్ర, జి.వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ పిడికిటి సుబ్బరత్తమ్మ, రెక్కల అనితారెడ్డి, జె.గోవిందయ్య, మిరియం రామారావు, పిడికిటి వెంకట నారాయణ, బద్దిపూడి మార్కు, పూనాటి ప్రభాకర్, మితికాల నారాయణ, కాకు తిరుపతయ్య పాల్గొన్నారు.

# 19 నుంచి మూల్యాంకనం

- డీఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు

ఒంగోలు: పది పరీక్షల మూల్యాంకనానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. మూల్యాంకన కేంద్రంగా స్థానిక డీఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేశారు. ప్రస్తుతం అక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సమీపంలోని మరో పాఠశాలలో తరగతులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టారు. డీఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మూల్యాంకనానికి ఇతరులు ఎవరు రాకుండా చర్యలు కట్టుదిట్టంగా చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే పాఠశాలలోని మౌలిక సౌకర్యాలపై దృష్టిపెట్టారు. టాయిలెట్ల నిర్వహణతోపాటు వేసవి రోజులు కావడంతో ఫ్యాన్ సౌకర్యం, లైటింగ్‌తో పాటు చల్లటినీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. మూల్యాంకనం చేసేందుకు 2.10 లక్షల జవాబు పత్రాలు జిల్లాకు చేరడంతో ఉపాధ్యాయుల కొరత లేకుండా చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. 800 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 260 మంది చీఫ్ ఎగ్జామినర్లు, మరో 260 మంది స్పెషల్ అసిస్టెంట్లను నియమించారు. మూల్యాంకనం చేసే సమయంలో ఉపాధ్యాయుల సౌకర్యార్థం డెస్కులు ఉండే బల్లలను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. సుదూర ప్రాంతాలనుంచి సైతం ఉపాధ్యాయులు హాజరవుతున్నందువల్ల క్యాంటీన్ సౌకర్యం కూడా కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఈ నెల 26వ తేదీతో మూల్యాంకనం ముగియనుంది. మరో వైపు స్థానిక సెయింట్ థెరెస్సా ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ పరీక్షల మూల్యాంకనానికి ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. ఈ నెల 25నుంచి కోడింగ్ నిర్వహించుకోవాలని ఆదేశాలు రావడంతో ఈనెల 28 నుంచి మూల్యాంకనం ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**పరీక్షల నిర్వహణపై ప్రశంస**

పదో తరగతి రెగ్యులర్, ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షల నిర్వహణ పట్ల ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా పరిశీలకుడు ఎంఆర్ ప్రసన్నకుమార్, డీఈఓ పి.రమేష్‌లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. చీమకుర్తిలో ఒకే గదిలో గణితం పరీక్షలో ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతూ పట్టుబడ్డ ఘటన మినహా పరీక్షలు పూర్తి ప్రశాంతంగా నిర్వహించారు. సిట్టింగ్ స్క్వాడ్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్లతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో పాటు ఎటువంటి ఆరోపణలు కూడా రాకపోవడం పరీక్షల నిర్వహణకు అధికారులు తీసుకున్న చర్యలను స్పష్టంచేస్తున్నాయి. నో మొబైల్ జోన్‌గా పరీక్షా కేంద్రాలను నిర్వహించడం కూడా ఇందుకు కలిసి వచ్చిందని చెప్పవచ్చు.

## చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల ఆదాయం

# రూ.15.72 లక్షలు

మార్కాపురం టౌన్: శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయానికి బ్రహ్మోత్సవాల సందర్భంగా రూ.15,72,917 ఆదాయం వచ్చిందని ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పెనుగొండ కేశవరావు తెలిపారు. ఆదివారం ఆలయంలో స్వామివారి హుండీ కానుకలు లెక్కించారు. కల్యాణం రోజున చదివింపుల ద్వారా రూ.5,14,377, ఉత్సవ ఉభయాల ద్వారా రూ.1,22,250, దర్శనం, పూజా టికెట్ల విక్రయం ద్వారా రూ.2,36,475, హుండీ కానుకల ద్వారా రూ.6,99,815 ఆదాయం వచ్చినట్లు వివరించారు. అర్చకుడు అప్పన్నచార్యులు, ధర్మకర్తలు నాలికొండయ్య, అర్జున్‌రావు, సిబ్బంది కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


హుండీ కానుకలు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

# పేదలందరికీ సంక్షేమ పథకాలు

- వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు


సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న వరికూటి అశోక్‌బాబు

కొండపి: పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని మూగచింతల గ్రామ సచివాలయం పరిధిలోని గుర్రప్పడియ గ్రామంలో ఆదివాకం 3వ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వరికూటి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణ చేసినప్పటికీ ఆ పార్టి మద్దతుదారులకు మాత్రమే పథకాలు అందించారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలతో సంబంధం లేకుండా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జగనన్న విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా నేరుగా డాక్టర్లనే ఇంటికి పంపి చికిత్స చేయిస్తున్నారన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో క్లినికల్ పరీక్షల సంఖ్య కూడా పెంచారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ మారెడ్డి అరుణకుమారి, సర్పంచ్ ఆళ్లసుజాత, పార్టీ నాయకులు మారెడ్డి వెంకటాద్రిరెడ్డి, ఆళ్ల శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

- బాపట్ల జాయింట్ కలెక్టర్ శ్రీధర్


ఎస్‌ఎల్ గుడిపాడులో రీ సర్వే మ్యాప్ పరిశీలిస్తున్న జేసీ శ్రీధర్

బల్లికురవ: ప్రభుత్వం భూ సమస్యలను పరిష్కరించేందుకు రీసర్వేను చేపట్టిందని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ తెలిపారు. ఆదివారం మండలంలోని ఎస్‌ఎల్ గుడిపాడులో జరుగుతున్న రీసర్వేను ఆయన పరిశీలించారు. రీసర్వేతో హద్దు రాళ్ల ఏర్పాటుతో పాటు పాస్ పుస్తకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన 'జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష, సమగ్ర భూసర్వే'తో భావితరాలకు కూడా భూ సమస్యలు లేకుండా ఉంటుందన్నారు. సర్వే ఆఫ్ ఇండియా ద్వారా భూములకు సంబంధించిన ఫొటోలు తీసి వ్యాలిడేషన్ తదుపరి సర్వే టీమ్‌తో రైతులకు ఉన్న హక్కు పత్రాలతో రీసర్వే చేస్తున్నట్లు చెప్పారు. రైతులు తమకున్న హక్కు పత్రాలు చూపించి సర్వే టీమ్‌కు సహకరించాలని కోరారు. జిల్లాలో 40 శాతం గ్రామాల్లో రీసర్వే పూర్తయి పాస్ పుస్తకాలు అందజేశామని, డిసెంబర్ నాటికి అన్ని గ్రామాల్లో రీసర్వే పూర్తిచేసి హద్దురాళ్లు ఏర్పాటు చేసి పాస్‌పుస్తకాలు రైతులకు అందజేస్తామని జేసీ వివరించారు. పరిశీలనలో తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, సర్వేయర్లు రాజు, చంద్ర సర్వే టీమ్ పాల్గొన్నారు.

**రైతులకు ప్రభుత్వ పథకాలు అందించండి**

చీరాల టౌన్: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుంది.. రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలను విస్తృతంగా అందించాలని జాయింట్ కలెక్టర్ శ్రీధర్ సూచించారు. ఆదివారం మండలంలోని గవినివారిపాలెంలోని రైతు భరోసా కేంద్రం–1 తనిఖీ చేశారు. ఆర్‌బీకే పరిధిలోని రైతులతో మాట్లాడారు. రైతు భరోసా కేంద్రంలోని రికార్డులు పరిశీలించి పలు సూచనలు అందించారు.

ఈ సందర్భంగా జేసీ మాట్లాడతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్మకాలు చేసుకోవాలన్నారు. అలానే మున్సిపాలిటీ నుంచి వచ్చే మురుగునీరు ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ కాలువలో కలవడం వల్ల పంటలు పండటం లేదని రైతులు జేసీ దృష్టికి సమస్యను తీసుకురావడంతో సమస్యను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, ఏవో సుమతీలను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, వీఆర్వోలు, రైతు భరోసా కేంద్రం ఉద్యోగులు ఉన్నారు.

# రాగితీగల చోరీ ముఠా అరెస్ట్

- నిందితుల వివరాలు వెల్లడించిన సీఐ లక్ష్మణ్


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ లక్ష్మణ్

అద్దంకి: రాగి తీగలను చోరీ చేస్తున్న ముఠా ఆటలను పోలీసులు ఆటకట్టించారు. సోమవారం సీఐ లక్ష్మణ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. అద్దంకి పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన కనపర్తి వినోద్ కుమార్, గరటయ్య కాలనీకి చెందిన సింహాద్రి నాగరాజు, శింగరకొండపాలేనికి చెందిన ఎర్రిబోయిన ఏడుకొండలు ముగ్గురు కలసి బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో సంచరిస్తూ పొలాల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలను పగులగొట్టి అందులోని రాగి వైరును చోరీ చేస్తుంటారు. సంతమాగులూరు మండలంలోని పరిటాలవారిపాలెం, ఏల్చూరు, అద్దంకి మండలంలోని చిన్నకొత్తపల్లి, కొంగపాడు, ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలంలోని తురకపాలెం, మాధవరం, తాళ్లూరు, దర్శి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని పొలాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి తీగను చోరీలకు గురైంది. వీరిపై తెలిపిన గ్రామాల పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి 112 కిలోల రాగివైరు, వీటి విలువ రూ.80 వేలు ఉంటుందని చెప్పారు. కాగా సోమవారం నిందితులు రాగి వైరును నరసరావుపేటలో విక్రయించేందుకు తీసుకువెళ్తుండగా దారి కాచి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్సై శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.